# బైబిలు దైవ ప్రేరణకు అంతర్గత రుజువులు

బైబిలునందలి విశ్వాసాన్ని బలపరచడానికి, శతాబ్దాలుగా, నిర్మలమైన మనస్సులు రెండు మహా స్తంభాలను చూచాయి: బైబిలుకు వెలుపటి రుజువులుగా హిజ్కియా సొరంగం వంటి వాటిని కనుక్కోడం,[1] అంతర్గత సాక్ష్యాలుగా బైబిలులోనే కనిపించే దాని మూలాలు. ఈ పాఠము అంతరంగ రుజువులకు పరిమితి చేయబడింది: (1) పరలోక సంబంధమైన గ్రంథ కర్తృత్వమును సూచించే సామాన్య లక్షణాలు, (2) మెస్సీయా రాకను గూర్చిన ప్రాచీన ప్రవచనాల ప్రాబల్యం, (3) యేసు ఎలాటివాడైయున్నాడు, మరియు (4) అవిశ్వాసుల ఆలోచనలపై బైబిలు ప్రభావం.

## "ఒక్కటే అయ్యున్న"

స్కాట్‌లాండ్ కవియు నవలా రచయితయునైన సర్ వాల్టర్ స్కాట్ మరణ దశలో ఉండగా, రెండువేల పుస్తకాలతో నిండిన ఒక గదిలో, ఏ పుస్తకం చదివి నీకు వినిపించ మంటావు అని తన స్నేహితుడు అడిగినప్పుడు. "అడగాలా? ఒకే ఒక పుస్తకముంది గదా?" అని ఆశ్చర్యపోయాడట![2]

బైబిలుకున్న పలు వింతైన లక్షణాలు పరలోక సంబంధమైన గ్రంథ కర్తృత్వమును తెలుపుతాయి: విభిన్నత్వంలో ఏకత్వము బైబిలు విశిష్ట గుణం. సరళత్వము, లోతు అనే వాటిని బైబిలు జతచేసినట్టు మరి ఏ ఇతర గ్రంథం దానికి సాటికాదు. అసాధారణమైన నిష్పక్షపాతంతో, క్లుప్తీకరణతో, కట్టుబాటుతో దేవుని వాక్యము చెప్పబడింది. మార్పులేవి అవసరంలేని నూతన సమాచారంతో కూడిన పరిపూర్ణమైన గ్రంథం అది ఒక్కటే.

సాహిత్య పరంగా శ్రేష్ఠమైన గ్రంథాలనేకం ఉన్నాయి. కాని అత్యున్నతమైనదిగా పేర్కొనబడేటప్పుడు ఉన్నది "ఒక్కటే ఒక్కటి." ప్రాచీన రచనలన్నింటిలో దేవుని వాక్యంతో మరేది సాటిరాదు. చాలా ప్రాచీన రచనలలో కొన్ని ఈ రోజువరకు సజీవంగా ఉన్నాయి, అయినా, పరిశుద్ధ లేఖనాల యొక్క అనేక ప్రతులు లభ్యమౌతున్నాయి.

"బైబిలు యొక్క విశేష లక్షణాలు" అనే శీర్షికలో 47వ పేజీలో ఆరంభమయ్యే పాఠంలో, బైబిలులోని ప్రతి గుణము లోతుగా చర్చింపబడుతుంది.

## "ప్రవక్తలను నమ్ముచున్నావా?"

పాత నిబంధనను సీరియస్‌గా తీసికొన్నట్టున్న రాజు ఎదుట నిలుచున్న పౌలు, అతడు పాత నిబంధన పట్ల ఆసక్తుడై ఉన్నట్లు తెలుసుకుని ఇలా అన్నాడు, "అగ్రిప్ప రాజా, తమరు ప్రవక్తలను నమ్ముచున్నారా? నమ్ముచున్నారని నేనెరుగుదును" (అపో. 26:27). రాబోయే మెస్సీయాను గూర్చిన ప్రవచనాలను రాజైన అగ్రిప్ప ఎంతవరకు చదివాడన్నది మనకు తెలియదు; కాని అతడు యూదుడు.[3] యూదుడైనా, అన్యజనుడైనా, క్రీస్తు నరావతారానికి ఎంతో ముందుగా ఉన్న – పాత నిబంధనను చదివినవాడు – మెస్సీయాను వారు ఎంత స్పష్టంగా ప్రవచించారో చూచినప్పుడు, అతడు ప్రవక్తలను నమ్మకపోడు.

యేసును గూర్చి సాక్ష్యమివ్వడమే ప్రవచనం యొక్క ముఖ్య ఉద్దేశము (ప్రకటన 19:10బి). ఆయనను గూర్చి ప్రవక్తలు సాక్ష్యమిచ్చారు (అపో. 10:43). స్త్రీ సంతానము సాతాను తలను చితుక ద్రొక్కును (ఆది. 3:15; గలతీ. 4:4; హెబ్రీ. 2:12–14). ఆయన అబ్రాహాము సంతతియై ఉండును (ఆది. 18:18; గలతీ. 3:16), యూదా గోత్రికుడైయుండును (ఆది. 49:10), దావీదు సంతతియైయుండును (కీర్తన. 89:3, 4). ఆయన కన్య గర్భమందు జన్మిస్తాడు (యెషయా 7:14) బేత్లెహేములో (మీకా 5:2). ముందుగా వచ్చువాడు ఆయనకు మార్గము సిద్ధపరచును (యెషయా 40:3). ఆయన గలిలయ పరిచర్య ప్రవచింపబడింది (యెషయా 9:1, 2). ఆయన మానవాతీతమైన జ్ఞానం (యెషయా 11:1–3) మరియు ఆయన అద్భుత కార్యాలు (యెషయా 35:5) కూడా ముందుగా చెప్పబడ్డాయి. దేవుని గృహముపైగల అనంతాసక్తి ప్రవచింపబడింది (కీర్తన. 69:9; యోహాను 2:16, 17).

వ్యసనాక్రాంతుడు, వ్యాధిననుభవించినవాడు, పాపములను భరించువాడనే ఉలికి పడునట్లు చేయు వాస్తవాలు ఆయన తరువాత జీవిత కాలాన్ని సూచిస్తాయి (యెషయా 53:3, 11). ఆయన దెబ్బలు తిన్నా నోరు తెరువలేదు (యెషయా 53:5, 7). ఆయన తృణీకరింపబడతాడు (యెషయా 53:3), ఆయన శిష్యులు పిరికివారైపోతారు (జెకర్యా 13:7). ముప్పై వెండి నాణ్యాలకు (జెకర్యా 11:12) వారిలో ఒకడు అప్పగిస్తాడు (కీర్తన. 41:9). లంచం చెల్లింపబడడానికి ఎంతోకాలం ముందు, రక్తపు డబ్బు ప్రవచింపబడింది (జెకర్యా 11:13). ఆయన ముఖంమీద ఉమ్మి వేయబడుతుందని (యెషయా 50:6) అక్రమ కారుల మధ్య ఉంటాడని (యెషయా 53:12) ప్రవచింపబడిన వాస్తవాలే, అపహసించ బడతాడని, పరిహాసపు మాటలతోనే కాదు (కీర్తన. 22:7, 8), చేదు చిరకతో కూడా (కీర్తన. 69:21) చెప్పబడింది. ఆయన వస్త్రముల కొరకు చీట్లువేసి పంచుకుంటారని (కీర్తన. 22:18), ఆయన కాళ్లు చేతులు పొడవబడతాయని (కీర్తన. 22:16బి), అయినా ఆయన ఎముకలలో ఏదియు విరువబడదని (కీర్తన. 34:20) చెప్పబడ్డాయి. సిలువ వేయబడినవాడు, సిలువ వేసిన వారికొరకు ప్రార్థిస్తాడని (యెషయా 53:12), ధనవంతునిచే పాతిపెట్టబడతాడని (యెషయా 53:9), అయితే ఆయన శరీరము కుళ్లు పట్టదని (కీర్తన. 16:10), ఆయన పరలోకానికి ఆరోహణుడౌతాడని చెప్పబడింది (కీర్తన. 45:6; 110:1–3).

క్రీస్తును గూర్చి పాత నిబంధనలో 332 ప్రవచనాలున్నట్టు కానన్ లిడ్డన్ లెక్కించాడు.[4] క్రీస్తును గూర్చియు, ఆయన రాజ్యమును గూర్చియు ఆల్ఫ్రెడ్ ఎడెషెమ్ 456 లేఖన భాగాలను గుర్తించాడు.[5] ఇవన్నీ ఒకే మనిషిలో ఆకస్మికంగా ఎలా నెరవేర్చబడతాయి? "ఎవడైనను ఆయన చిత్తము చొప్పున చేయ నిశ్చయించుకొనినయెడల, ఆ బోధ దేవునివలన కలిగినదో, లేక నా యంతట నేనే బోధించుచున్నానో, వాడు తెలిసికొనును" అని క్రీస్తు ఉద్ఘాటించడంలో ఆశ్చర్యం లేదు (యోహాను 7:17ఎ). అవిశ్వాసానికి క్షమాపణ ఉండదు.

బైబిల్లో ఉన్న వింతైన ప్రత్యేకత ఏమంటే – మత సంబంధమైన యితర గ్రంథాలు (ఇస్లాం, బుద్ధిజం, కన్ఫ్యూషియనిజం, షింటోయిజం, జొరాస్ట్రియనిజం, వగైరాలు) భవిష్యత్తును గూర్చి ముందుగా సూచించడానికి ఏ ప్రయత్నాలు చేయవు. తన ప్రవచనాల మూలంగా బైబిలు తప్పు అనిగాని రైటనిగాని రుజువు చేయబడడానికి అవకాశాలు కల్పిస్తుంది – ఇతర మత గ్రంథాలు అలాటి అవకాశాన్ని తీసికొనడానికి తెగించవు.

ప్రవక్తలని తమ్మును గూర్చి చెప్పుకునేవారు బైబిలు ప్రవక్తలతో పోల్చబడినప్పుడు, ధర్మ సంకటంలో పడతారు. ఉదాహరణకు, జార్జి కానింగ్ అనే బ్రిటిష్ ఏలిక (1770–1827) దక్షణ అమెరికాలోని విదేశీ స్థావరాలు యునైటెడ్ స్టేట్స్‌లా మారిపోతాయన్నాడు. బ్రిటిష్ ప్రధాని డిస్రేలి (1804–81) దక్షణపు కాన్ఫిడెరెసీ స్వతంత్ర దేశమౌతుందని చెప్పాడు. రాబర్ట్ ఇంగర్‌సోల్ (1833–99) పది సంవత్సరాలలోగా ప్రతి సంఘానికి రెండు థియేటర్స్ వెలుస్తాయని చెప్పాడు. జెరోమ్ కార్డన్ (1501–76) ఇటలీ దేశపు గణిత శాస్త్రవేత్త తన సొంత మరణాన్ని గూర్చిన దినము, గంటను గూర్చి ముందుగానే చెప్పి, సరియైన సమయంలో ఆత్మహత్య చేసికొన్నాడు.

## "పూర్తిగా కాంక్షణీయుడు ఒక్కడే"

బైబిలు మానవ మూలమైనది కాదని చూపించే అంతర్గత రుజువులలో అతి శ్రేష్ఠమైనది ప్రభువైన యేసు యొక్క శీలము. ఎక్కడో ఒక మినహాయింపు తప్ప, యేసు అను వ్యక్తిని అభినందించడంలో విశ్వాసులును, అవిశ్వాసులును ఏకమౌతారు. "మనుష్య కుమారులలో యేసుకంటె గొప్పవాడు ఎవడును పుట్టలేదని సకల యుగములు ప్రకటించును" అని జోసఫ్ రేనన్ (1823–92) అనే అవిశ్వాసియైన తాత్వికుడు అన్నాడు. యేసు అందరిలో అతి ప్రత్యేకమైనవాడు, షారోనులోని రోజా పుష్పము, లోయలోని వల్లి పద్మము, పదివేలలో అతి సుందరుడు, పూర్తిగా కాంక్షణీయుడు,[6] దేవుని వాక్యమైన ఆయనను మాటలు వర్ణింపలేవు!

యేసు పరిపూర్ణుడైనా, స్వనీతికి దూరుడైయున్నాడు. ఆయన సాత్వికుడు దీన మనస్సుగలవాడు. తన భూ సంబంధమైన తల్లిదండ్రులకు తన్ను తాను లోబరచుకొన్నాడు. తన సొంత అవసరాలను మరచిపోయి, ఆత్మలను రక్షించే విషయంలోను, అవసరములో ఉన్నవారికి సహాయపడుటకును తన్ను తానే హెచ్చించుకున్నాడు. కడకు ద్వేషింపబడిన సమరయుల కొరకు కూడా, భూ సంబంధమైన ఏ అధికారమును ఆయన కోరక పోయినను, దేవాలయము యొక్క పవిత్ర స్వభావాన్ని అగౌరవపరచినవారిని బలవంతంగా తోలివేశాడు.

ప్రేమకును, పరిచారమునకును పరిపూర్ణమైన మాదిరియైన యేసు, యితరుల కొరకు తన్ను తాను ఉపేక్షించుకున్నాడు. ఆయన మంచితనాన్ని గుర్తించి, ఎవడును ఆయన దైవత్వాన్ని నిరాకరించనేరడు.

యేసులాంటి ఉత్తమ పురుషుణ్ణి ఎవ్వరూ కూడా ఊహించలేరు. సువార్త లేఖకులు ఆయనను గూర్చిన కథలు కల్పించియున్నట్టయితే, వారు యేసుకు ఆరోపించిన దానికంటే గొప్ప అద్భుతాన్ని సాధించియుండేవారే – ఎందుకంటే, వారు కేవలం నరమాత్రులుగా, ఒక పరిపూర్ణమైన వ్యక్తిని సృష్టించి, ఒక సమగ్రమైన నడవడికను ఆరోపించారు.

అపొస్తలులు యేసును కల్పించుకొనేంత గొప్పవారో, ఉన్నతులో కారని ఒక పండితుడు పేర్కొన్నాడు. రాజ్యమును గూర్చిన వారి ఆలోచనలు భౌతికమైనవి (మార్కు 10:35–45); పరిసయ్యుల "పులిపిండి" అనేదాన్ని వారు గ్రహించలేదు (మత్తయి 16:5–12); తమ్మును తాము ఉపేక్షించుకొనడమంటే ఏమో వారికి అర్థం కాలేదు (మత్తయి 16:21–26); నైతిక ధైర్యము వారికి లోపించింది (మత్తయి 26:31–35, 51–56, 69–75); ఇతర జాతులయెడల వారు పరపక్ష ద్వేషులుగా ఉన్నారు (లూకా 9:51–56).

## "నేను నమ్మక యుంటిని"

"అయినను నేను వచ్చి కన్నులార చూడకమునుపు ఆ మాటలను నమ్మక యుంటిని" అని షేబరాణి రాజైన సొలొమోనుతో అంది (1 రాజులు 10:7ఎ; 2 దినవృ. 9:6ఎ). అలాగే, క్రీస్తును గూర్చిన రుజువులను పరిశీలించేవరకు అనేకులు బైబిలును సందేహించు వారుగాను, నమ్మనివారుగాను ఉన్నారు. అలా చేయడంవలన, మానవ జీవితాల్లో క్రీస్తు ఎలాంటివాడో "సగమైనను" తెలుపబడలేదని గ్రహించారు.

సర్ జార్జ్ లిటిల్‌టన్ (1709–73) ఈటన్‌లోను, ఇంగ్లాండులోని ఆక్స్‌ఫర్డ్‌లోను విద్యను అభ్యసించాడు. అతడు పార్లమెంట్‌లో ప్రవేశించి గొప్ప కోశాధికారి పదవిలో ఉన్నాడు. అతడు విద్యావంతుడైనందున అతని జీవిత చరిత్ర డా. సామ్యేల్ జాన్‌సన్‌చే లిఖించబడింది. పద్దెనిమిదియవ శతాబ్దపు సాహిత్య సరళిలోని అనేకులవలె, లిటిల్‌టన్ తన స్నేహితుడైన గిల్బర్ట్ వెస్ట్ అనేవారు – హెన్రీ సెంట్ జాన్ బోలింగ్ బ్రోక్, ఫిలిప్ చెస్టర్ ఫీల్డ్, అలెగ్జాండర్ పోప్, మరియొక సందేహవాది యొక్క వలలో చిక్కుకొని, లేక ప్రభావమువలన క్రైస్తవ మతాన్ని నిరాకరించారు. బైబిలు కేవలం వంచనయని పూర్ణంగా విశ్వసించినవారై, లిటిల్‌టన్ మరియు వెస్ట్ అనేవారు యేసుక్రీస్తు "మోసం" అని ప్రదర్శించడానికి తీర్మానించుకున్నారు.

లిటిల్‌టన్, "పౌలు మార్పును," వెస్ట్ "క్రీస్తు పునరుత్థానాన్ని" విమర్శించడానికి పూనుకున్నారు. వారు ఆరంభించినప్పుడు ప్రతి ఒక్కడు పక్షపాత బుద్ధితో ఉన్నారు. అయితే వారిద్దరు వేరు వేరుగా క్రైస్తవ్యాన్ని కూల ద్రోయడానికి చేసిన పరిశోధనల ప్రయాస ఫలితంగా దేవుని వాక్యాన్ని నమ్మేవారిలా అయ్యారు. వారు తమ పఠనాల తరువాత మోసాన్ని ప్రదర్శించి ఉత్సహించడానికి కాక, తమ మునుపటి తప్పుకొరకు దుఃఖించుతూ, వారు కనుగొన్నదానికి ఆనందించారు.

వారిలో ప్రతి ఒక్కడు ఒక్కొక్క వ్యాసాన్ని వ్రాశాడు: "క్రీస్తు పునరుత్థానం గురించి

తెలుపబడిన అభిప్రాయాలు" అనే దానిమీద వెస్ట్ అనేవాడు, "పౌలు యొక్క మార్పును గురించిన అభిప్రాయాలు" అనే దానిమీద లిటిల్‌టన్ వ్రాశారు. లిటిల్‌టన్ కనుగొన్నవి వెస్ట్‌కు రాసిన ఉత్తరం రూపంలో ప్రచురించబడ్డాయి. మొదటి పేరాగ్రాఫ్ యిలా అంటుంది, "... క్రైస్తవ్యం దైవికమైన బయల్పాటేయని రుజువు చేయడానికి పౌలు యొక్క మార్పే చాలినంత నిరూపణగా ఉంటుంది."[7]

పౌలు మారాడని[8] అనే విషయాన్ని గూర్చి లిటిల్‌టన్ పరిశోధనతో కూడిన విచారణ జరిగించాడు. వాటిలో నాల్గే నాలుగు సాధ్యమయ్యే నిర్ణయాలు తీసికోవచ్చన్నాడు: (1) దమస్కు రోడ్డుమీద కలిగిన దర్శనాన్ని గూర్చి పౌలు అబద్ధంగా రూపించబడ్డాడు; (2) అతడు, అత్యధికమైన ఆసక్తిని కనుపరచేవాడుగా, తాను దర్శనాన్ని చూచానని తప్పుగా తలంచాడు; (3) క్రైస్తవులు అతన్ని మోసగించారు; లేదా (4) అతడు సత్యాన్ని చెప్పాడు.

మొదటిది వెనువెంటనే నిరాకరింపబడింది. అలాటి సంఘటనను పౌలు ఎందుకు అబద్ధీకరించి, ఆ అబద్ధానికి తన జీవితపు దిక్కును మార్చ అనుమతించి, ఆ అబద్ధంకొరకే చస్తాడా? మోసం చేయడానికి నటించేవారైతే – ధనము, అధికారము, దురాశ, లేక పలుకుబడి అనే ఉద్దేశాలతో తమ అబద్ధాన్ని ప్రేరేపిస్తారు. అలాటి స్వభావాన్ని పౌలుకున్న స్వభావంగా ఆరోపించ వీలులేనందున, ఆ మొదటి భాగాన్ని నిరాకరించ వలసిందిగా తార్కిక జ్ఞానం బలవంతం చేస్తుంది.

రెండవ అవకాశం, మత పిచ్చిగాడైన పౌలు తానేమి చూచాననుకున్నాడో, దాన్ని అపార్థం చేసికొన్నవానిగా చేస్తుంది. ఏదియెలాగున్నా, కల్పితమైన దర్శనాన్ని పరలోకం నుండి కలిగిందనుకునే మనోస్థితికి పూర్తిగా వ్యతిరేకమైనవాడు పౌలు. తన జీవితమంతా యేసు మోసగాడు అని వెల్లడి చేయడానికి అతడు నిఘా వేశాడు. అపార్థం చేసికొన్న ఆసక్తి పరుడైతే ఏదో చూచినట్టు విన్నట్టు భ్రమించే మానసిక స్థితికి మొగ్గినవాడైయుంటాడు. పౌలు స్వభావం దానికి వ్యతిరేకమైనది. తన జీవితమంతా, పరిశీలనచేయని ఉద్రిక్త స్థితికి లొంగిన దానికంటె, వివేకముతోను, విచక్షణతోను, జాగ్రత్తయైన పరిశీలనతోను కూడియుంది. ఈ విధంగా రెండవ నిర్ణయ స్థానం కూడా నమ్మదగింది కాదని లిటిల్‌టన్ వాదించాడు. 1 కొరింథీ. 13:1–13లో పౌలు అద్భుతాలకంటె దయ కనికరం మిన్న అని చెప్పిన దానిగూర్చి లిటిల్‌టన్ యిలా అన్నాడు, "ఇది వీరావేశపు భాషయేనా? ఈ లేఖన భాగంలో యిటు ఉద్రిక్తత గాని, అటు మూఢ భక్తిచే మోసగింపబడినవాడి అభిప్రాయం గాని కనబడవు; ..."[9]

మూడవ భాగాన్ని గూర్చి, క్రైస్తవులు మోసగించే ప్రవృత్తిలో ఉన్నా, పౌలు వారిని నమ్మియుండేవాడు కాడు. అతడు క్రైస్తవులను చంపుతున్నాడు, వారి మాటలను వినడు. అందువలన మూడవ భాగం బహు బలహీనమైనదిగా ఉంది.

సాధ్యమైనంతవరకు తక్కినవాటిని వదిలేసి, పౌలు అద్భుతమైన యేసు దృశ్యాన్ని చూచినట్టు లిటిల్‌టన్ ఒప్పుకున్నాడు. పౌలు చెప్పిన సత్య వృత్తాంతం ఒక్కటే యేసును హింసించడంనుంచి యేసు కొరకు త్యాగం చేసేవరకు పౌలువంటి దృఢమైన మనస్సును మరలించుటకు తార్కికమైన హేతువు దోహదం చేసింది.

లిటిల్‌టన్ ప్రచురణ ఎంతగా ఒప్పిదమైనదంటే, నాస్తికులు ఎన్నడును దానికి

ప్రత్యుత్తరాన్ని సృష్టించలేరని డా. సామ్యేల్ జాన్‌సన్ అన్నాడు. ఆ ప్రచురణను “అతి కుశలతగలది” అని, “ఈ తరంలో బయల్వెడలిన వాటన్నింటిలో పరిపూర్ణమైనదని” లిటిల్‌టన్‌కు అత్యంత సన్నిహితుడైన, స్నేహితుడుగా ఉన్న డా. ఫిలిప్ డోడ్రిడ్జ్ వర్ణించాడు.

## ముగింపు

బైబిలు దేవుని వద్దనుండి వచ్చిందని బైబిల్లోనే రుజువుంది. ఆశ్చర్యకరమైన పాత నిబంధన ప్రవచనాలు, యేసు క్రీస్తునందు నెరవేర్చబడిన వాటితోకూడ, యేసు పరిపూర్ణమైన జీవితం, లేఖనముల దైవికమైన గుణాన్ని తెలుపుతోంది. ప్రతి మనిషి బైబిలు దైవ ప్రేరేపిత వాక్యమని అంగీకరించడం తప్పనిసరి.

సూచనలు

[1]అష్షూరీయులచే పట్టణము ముట్టడి వేయబడినప్పుడు, యెరూషలేములోనికి నీళ్లు రప్పించడానికి గాను హిజ్కియా సిలోయమను సొరంగాన్ని కట్టించాడు. 1880లో ఆ సొరంగంమీద కనుగొనబడ్డ వ్రాత హిజ్కియా పరిపాలనా కాలపు అంచనాలను బలపరచుతుంది (c. 716–681 క్రీ.పూ.). 2 రాజులు 20:20లో ప్రస్తావించబడ్డ సంఘటనలను ఆ సొరంగం స్థిరపరచుతుంది (Merrill C. Tenney, ed., *The Zondervan Pictorial Encyclopedia of the Bible* [Grand Rapids, Mich.: Zondervan Publishing House, 1975], s.v. “Hezekiah” and “Siloam.)” [2]T. Harrison, *Three Hundred Testimonies in Favor of Religion and the Bible by Distinguished Men and Women* (Cincinnati: Robert Clarke & Co., 1888), 340. [3]అపొ. 24:24లో అగ్రిప్ప చెల్లియైన ద్రుసిల్ల యూదురాలు అని పిలువబడింది. హేరోదు కుటుంబాన్ని గూర్చిన చార్ట్ “అపొ. 3” సంచికలో కన్పిస్తుంది. [4]Floyd E. Hamilton, *The Basis of the Christian Faith*, 3d ed. (New York: Harper & Brothers, 1946), 156-57. [5]Alfred Edersheim, *Life and Times of Jesus the Messiah* (New York: Longmans, Green, and Co., 1900) 2:710-41. [6]ఈ ప్రయోగాలు పరమగీతంలోనుండి తీసికోబడ్డాయి: 2:1; 5:10, 16, ప్రఖ్యాతిగాంచిన పాటలలో యేసుకు యివి వర్తింపజేయబడ్డాయి. [7]George Lyttelton, “Lord Lyttelton on the Conversion of St. Paul,” in James D. Bales, *Saul: From Persecutor to Persecuted* (Shreveport, La.: Lambert Book House, 1975), 106. [8]పౌలు మార్పును గూర్చిన సంఘటనలు అపొ. 9; 22; 26లో ఉన్నాయి. [9]Lyttelton, 129.

## దైవ ప్రేరేపణకు బహిరంగ రుజువులు: మృత సముద్రపు చర్మపు చుట్టలు

బైబిలుకు సంబంధించి పురావస్తు శాస్త్రంలో అంతటికి మించిన డిస్కవరీ 1947లో కనుగొన్న మృత సముద్రపు చుట్టలు. పాత నిబంధన పుస్తకాలు సంపూర్ణమైనవని, నమ్మదగినవనే మన నమ్మకం మీద ఆ చర్మపు చుట్టలు ఏలాటి ప్రభావాన్ని సూచిస్తాయి? కింగ్ జేమ్స్ వెర్షన్ ఆధారం చేసికొన్న యెషయా గ్రంథపు మూల గ్రంథానికి (దాదాపు తొమ్మిదవ క్రీ.శ. శతాబ్దపు మసోటొరిక్ టెక్స్టక్కును) కుమ్రన్ గుహల్లో కనుగొన్న (క్రీ.పూ. 100 ప్రాంతంలో వ్రాయబడిన) యెషయా పుస్తకపు ప్రతులకును మధ్యగల ఏకీభావానికి పండితులు ఆశ్చర్యపోయారు.[1] ఏల్ యూనివర్సిటీ ప్రొఫెసర్‌గా ఉన్న మిల్లర్ బర్రోస్ "దాదాపు వెయ్యి సంవత్సరాల కాలంలో టెక్స్ట్‌లో మార్పు కన్పించకుండడం ఆశ్చర్య పడవలసిన విషయమే"[2] "మృత సముద్రపు చర్మపు చుట్టలు ట్రెడిషనల్ టెక్స్ట్‌కు నమ్మకమైన సపోర్టు నిస్తున్నాయి. కన్పించే వ్యత్యాసాలు తర్జుమాలకు స్థలాన్ని తీసికోవలసినంత తరచుగా లేవు."[3] పైగా, వ్యత్యాసాలను గూర్చి ఆలోచించి నప్పుడు, "(చర్మపు చుట్టలన్నిటిలో) బైబిలు యొక్క మత సంబంధమైన బోధను గ్రహించుకొనడంలో ఏ మార్పును అవి జరిగించవు."[4]

పురావస్తు శాస్త్రంవలన స్థాపించబడిన బైబిలు పాఠ్యాంశంలోని యథార్థతను బట్టి మరొక ఏల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ ఇంప్రెస్ అయ్యాడు. "ప్రాచీన ప్రతుల డిస్కవరీవలన ఆమోసు, యెషయా, యేసు లేక పౌలులనుగూర్చి ఆలోచించవలసిన దానిలోగాని, అధికమయ్యేదో మార్చబడేదో లేదు."[5] బైబిలు విశ్వాసం ఎవరి హృదయాల్లో నాటబడలేదో, వారు, దేని కంటెను మానవాళికి ఎక్కువ ఉపకారం చేసిన గ్రంథంలో లోపాలు కనిపెట్టడమే సంతోషంగా భావించడం విచారకరం.

ఇందు కొరకుగాను, బైబిలు విశ్వాసులను కలవరపెట్టేది ఏదైనా దొరుకుతుందేమో నిరీక్షణతో అనేక గంటలు కొందరు మృత సముద్రపు చుట్టలను పరిశోధించ బూనుకున్నారు. కుమ్రన్ డిస్కవరీస్ యేసు ఎన్నడు నివసించలేదని రుజువు చేస్తున్నట్టు బ్రిటిష్ ప్రెస్ రిపోర్టులో అలాటి అత్యధికమైన వింతైన తత్వం కన్పించింది.[6] యేసు జన్మకు వంద సంవత్సరాలకు ముందే ఆ చర్మపు చుట్టలు వ్రాయబడినవని (ప్రపంచంలో తప్పు) అందునుబట్టి ఆయన ప్రస్తావించబడలేదు అని ఒకడు గ్రహించినప్పుడు అవిశ్వాసులైన వారు తప్పును కనుగొనడానికి ఆకాశాన్ని భూమిని ఎలా చుట్టి వస్తారో ఒకడు చూడగలడు. మరియు అవిశ్వాసం పక్షంలో రుజువు లేదని ఒకడు గ్రహిస్తాడు.

---
సూచనలు

[1]F. F. Bruce, *Second Thoughts on the Dead Sea Scrolls* (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1961), 17. [2]Millar Burrows, *The Dead Sea Scrolls* (New York: Viking Press, 1955), 304. [3]Ibid., 348. [4]Ibid., 320. [5]Joseph P. Free, *Archaeology and Bible History* (Wheaton, Ill.: Van Kampen Press, 1950), 156-57. [6]Bruce, 138. The article was issued in *Komsomolskaya Pravda* in 1958.